మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 2 | నవంబర్ | 2023 | పేజీలు : 8



## పద్మా దేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

22 ఏళ్ల అనుబంధం మనది

విష ప్రచారాలను తిప్పికొట్టండి

కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

8 లో



# ప్రతి ఒక్కరికి సముచిత స్థానం



- ప్రమాద హెచ్చరిక రాసి ఇల్లు ఇవ్వలే
- బీఆర్ఎస్‌ను ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలి
- ఆరు గ్యారంటీలతో గడప గడపకు వెళ్లాలి
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్,నవంబర్ 1,(మనం న్యూస్): పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించే బాధ్యత నాదేనని కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీజేపీ నుండి అక్కు శ్రీనివాస్, ఆయనతో పాటు మరో 40 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వాగతం పలికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలుగా ప్రజా సమస్యల పై పోరాడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నుండి పోకుండా ఉన్న నాయకులందరిని చూసుకునే బాధ్యత నాదే అన్నారు. పార్టీలో వీళ్లందరికి సముచిత స్థానం కల్పించే బాధ్యత నాదేనని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానమైన శత్రువు బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి అందరం కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు గెలవడానికి, ప్రజా ప్రభుత్వం రావడానికి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో న్యాయం జరగడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక

మిగతా 2లో..



# వలస పక్షులు ఎన్నికలొచ్చినప్పుడే వస్తరు

- కల్లబొల్లి మాటలతో లబ్ధి పొందాలని చూస్తరు
- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నన్ను ఆశీర్వదించండి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,నవంబర్ 1,(మనం న్యూస్): వలస పక్షులు ఎన్నికలొచ్చినప్పుడే వస్తరు...కల్లబొల్లి మాటలతో లబ్ధి పొందాలని చూస్తరు..నమ్మితే మోసపోతం...మోసపోతే గోసపడుతామని హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్ అన్నారు. అక్కనపేట మండలంలోని నందారం, కపూర్‌నాయక్ తండా, పూసల తండా, పోతారం(జే)

మిగతా 2లో..



## విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

ఎన్నికల శిక్షణ తరగుల పరిశీలన: జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

3 లో





## విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

సిద్దిపేట, నవంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః పోలింగ్ రోజున ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైన్స్ నియోజకవర్గం వారీగా ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణ తరగతులను బుధవారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎడ్యుకేషన్ హబ్‌లోని మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారికి ఎలాంటి సమస్య ఎదురైనా డైరీలో నోట్ చేసుకొని అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. వందశాతం ఎన్నికల ప్రక్రియ గురించి ఈ శిక్షణలో నేర్చుకోవాలన్నారు. హ్యాండ్‌బుక్, ఈవియం బ్రోచర్ బుక్‌లను పోలింగ్‌కు నెలముందే పుస్తకాలు అందిస్తున్నట్లు, వాటిని క్షుణ్ణంగా చదివి పోలింగ్ ప్రక్రియ వందశాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ రోజు నిర్వహించే మాక్‌పోల్ ప్రక్రియ ద్వారా విధులు ఎలా నిర్వహించాలో తెలుసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట, గజ్వేల్ ఆర్‌ఓలు రమేష్ బాబు, బన్సీలాల్, ఏఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

**-ఎస్ఎస్‌టి శిభిరం పరిశీలన**

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలోభాగంగా సిద్దిపేట పట్టణంలోకి వెళ్లే మార్గంలో రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి శిభిరాన్ని జిల్లా ఎన్నిల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ బుధవారం పరిశీలించారు. రోజువారి వాహన తనిఖీలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. 24 గంటలు మూడు షిఫ్టులలో అప్రమత్తంగా ఉండి అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి మనీ, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు.




# వలస పక్షులు ఎన్నికలొచ్చినప్పుడే వస్తరు

మొదటి పేజీ తరువాయి..

అనుబంధ గ్రామం తురకవాణికుంట, ధర్మారం, మసిరెడ్డి తండా, మల్చేరు తండా, రేగొండ, గోవర్ధనగిరి, బొడిగపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసాం ఎన్నికల తర్వాత ఆ ప్రాజెక్టును కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల కుట్రలతోనే ప్రాజెక్టును ప్రారంభించుకోలేదని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలోని గడప గడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. ఎక్కడికెళ్లినా ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల ఆదరణ చూసి ఈ సారి కూడా భారీ మెజార్టీతో ఖచ్చితంగా గెలుస్తాననే ధీమాను ఆయన వ్యక్తం చేసారు. పదేళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని అవే గెలిపిస్తాయన్నారు. ఎన్నికల సమయంలో వేరే పార్టీవాళ్లు వస్తారని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఏ సమస్య వచ్చినా అండగా ఉన్నానని ఆయన గుర్తు చేసారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేసారని ఆయన పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు, వలస పక్షుల వలే ఎన్నికలు వచ్చినప్పుడే ఇక్కడికి వస్తారని, కలబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారనానరు. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నన్నే మీరు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గులాబీ జెండా అండగా ఉన్నన్ని రోజులు ప్రజలకు ఎలాంటి కష్టాలు రావన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయిన తర్వాత మరిన్ని పథకాలు వస్తాయన్నారు.



తెలంగాణ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లు సాధించాలని చూస్తున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, తెలంగాణను అభివృద్ధి చేసే పార్టీనే ఆదరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు పాలించి వెలగబెట్టిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ, నేషనల్ లేబర్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## బడి ‘గంటకు ముందే తాళం’

### సమయపాలన పాటించని ఉపాధ్యాయుడు

### రోజూ ఇదే వైనం... నష్టపోతున్న విద్యార్థులు



పాపన్నపేట, నవంబర్ 01, మనం న్యూస్ః పాపన్నపేట మండల పరిధిలోని అమ్రియా తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఇకరు సాధారణ సెలవులో ఉండగా మరొకరు సాయంత్రం బడి గంటకు ఒక గంట ముందు తాళం వేయడంతో




విద్యార్థులు వారి వారి ఇళ్లకు వెళ్లిపోయారు. నిజానికి పాఠశాల ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:15 వరకు తెరిచి ఉంచి ఉపాధ్యాయులు కూడా పాఠశాలలోనే ఉండాలి. కానీ ఆ పాఠశాల బుధవారం గంట ముందే తాళం వేసి ఉంది. విధుల్లో ఉన్న ఉపాధాయయుడు పూర్ణచందర్‌కు ‘మనం’ ప్రతినిధి ఫోన్ చేసి వివరణ కోరగా తాను అందుబాటులో లేనని పొంతనలేని సమాధానాలు చెప్పడం జరిగింది. కాగా రోజు సాయత్రం 3:30 గంటలకే తాళం వేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రాష్ట్రంలో ప్రాథమిక విద్యా విధానాన్ని పటిష్టపరిచేందుకు పలు కార్యక్రమాలు చేపడుతుంటే కొంతమంది ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించడం విచారకరం.

**-ఎంఈఓ వివరణ**

ఇదే విషయమై పాపన్నపేట ఎంఈఓ నీలకంఠంను వివరణ కోరగా సమయపాలన పాటించని సదరు పుపాధ్యాయులపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

మొదటి పేజీ తరువాయి..

పాత్ర పోషించానని ఆయన తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతం ప్రగతిశీల భావాలు కలిగిన ప్రాంతమన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నానని ఆయన కోరారు. ఒక్కసారి ఈ పది సంవత్సరాల ప్రభుత్వాన్ని మార్చడానికి మాతో చేయి చేయి కలిపి గొంతు కలిపి రమ్మని ఆయన పిలుపునిచ్చారు. వారందరికి బాధ్యతగా ఆహ్వానం పలుకుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నిజం చేసుకునేందుకు ఉద్యమకారులందరూ కాంగ్రెస్ పార్టీకి మద్ధతు పలకాలన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలకు జరిగిన అన్యాయం పై పోరాడటమే కాంగ్రెస్ ధ్యేయం అన్నారు. సోనియమ్మ ఏ ఆకాంక్షతో తెలంగాణ ఇచ్చిందో ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఏమి పట్టించుకుందో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఆలోచించాలన్నారు. హుస్నాబాద్ ప్రాంతం ఎంతో అభివృద్ధి అయ్యే అవకాశం ఉండి కూడా ఎమ్మెల్యేకు కనీస అంశాల పట్ల అవగాహన లేకపోవడం వల్లనే అభివృద్ధి జరగలేదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి దగ్గరకి పోయే అవసరం లేకుండా ముఖ్యమంత్రే వీళ్ల ఇంటికి వచ్చిన ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రచారంలో భాగంగా కె.బి.కాలనీకి పోతే ఓ ఇంటి గోడ పై హెచ్చరిక రాసిపెట్టారని ఆ ఇంటిలో ఉంటే ప్రమాదం జరుగుతుందని రాసినప్పటకి వాళ్లకి మాత్రం ఎటువంటి ఇల్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలవాలి ప్రజలు సమస్యలు పరిష్కరించబడాలన్నారు. చిన్న చిన్న అంశాలు పక్కనబెట్టి మనమందరం కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ అదిష్టాన వర్గం నా అభ్యర్థిత్వాన్ని నిర్ణయించాక కోహెడ మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీలో చేరారు. మంగళవారం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో ఉద్యమ నాయకులు రమేష్ నాయక్, తిరుపతి నాయక్, వీరన్న నాయక్, దినేష్ నాయక్‌లు జాయిన్ అయ్యారు. ఉమ్మడి జిల్లాలో మహాదేవపూర్ లాంటి ప్రాంతం తర్వాత గిరిజనులు నివసించే ప్రాంతం ఐటిడిఏ కిందకి వచ్చి జీవితాలు బాగుపడుతాయి అనుకున్న గిరిజన సోదరుల జీవితాలు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పోరాట యోధుడిగా ఉద్యమాల కోసం ఉద్యమించిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల్లో



ఉండేవాడని ఆయన గుర్తు చేసారు. నాకే టికెట్ వచ్చింది బయట ఏం ఉంటావ్ వచ్చేయ్ పార్టీలోకి అని అహ్వానం పలకడం జరిగిందన్నారు. అహ్వానం మేరకు పార్టీలో చేరిన అక్కు శ్రీనివాస్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పూదరి శ్రీనివాస్, పొలవేని కృష్ణ, గుగులోతు రాజునాయక్, చొక్కం గణేష్, జున్నోజు శ్రీకాంత్, అనువోజు ఆంజనేయులు, పోలోజు రవీందర్, సావుల వెంకట్, అనబోయిన శ్రీకాంత్, గట్టు శ్రీనివాస్, హరీశ్, మహేశ్, సంపత్, తదితరులున్నారు.

# బీజేపి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి

## -ఐదేళ్లు అవకాశమిస్తే నలుదిక్కులా అభివృద్ధి చేసి చూపిస్తా
## -బిఆర్ఎస్, కాంగ్రెస్ హామీలతో దుబ్బాకకు ఒరిగేదేమీ లేదు
## -దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు



దుబ్బాక టౌన్, నవంబర్ 01, మనం న్యూస్ః దుబ్బాక అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, గెలిచిన రెండున్నరేళ్లలో దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచానని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున దుబ్బాక పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు దుబ్బాక ఒక కన్ను, సిద్దిపేట ఒక కన్ను అని చెప్పి ఇక్కడి ప్రాంత అభివృద్ధికి ఎందుకు నిధులు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సుందరీకరణకు రూ.150 కోట్లు పెట్టిన మంత్రి అవే నిధులు దుబ్బాక నియోజకవర్గానికి కేటాయిస్తే దుబ్బాక మరింత అభివృద్ధి పథంలో ముందుండేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవక ముందు దుబ్బాక బస్టాండ్ ఎలా ఉండేదో ప్రజలందరికీ తెలుసని, గెలిచిన సంవత్సరం లోపే దుబ్బాక బస్టాండ్‌ను అన్ని హంగులతో నిర్మించడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లు 2018లో పూర్తయినా కూడా వారికి కేటాయించలేదని, తాను గెలిచాకే పేదప్రజలకు పూర్తయిన ఇండ్లను ప్రభుత్వం సహకరించకున్నా వారికి అందించడం జరిగిందన్నారు. ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా అనునిత్యం ఈ ప్రాంత సమస్యలపై గళమెత్తడం జరిగిందని, ప్రశ్నించడం వల్లనే ఇక్కడ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రెండున్నరేండ్లలోనే దుబ్బాకను అభివృద్ధి పథంలో ఉంచేందుకు కృషి





చేశారని, ఐదేండ్లు అవకాశం ఇస్తే దుబ్బాకను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రశ్నించే గొంతుకు ఇక్కడి ప్రజలు పట్టం కడుతారని ఆశిస్తున్నానన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో వంద పడకల ఆసుపత్రి పూర్తయినా దుబ్బాకలో మాత్రం అరకొర పనులతో పూర్తి చేయలేదని, ఏదైనా అనారోగ్య సమస్య ఎదురైతే సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ నేడు పూర్తి హంగులతో ఆసుపత్రిని పూర్తి చేసి ఇక్కడి ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం సర్వ హంగులతో సొంత నిధులు రూ.50 లక్షలతో ఆసుపత్రికి అంబులెన్స్‌ను కూడా అందించడం జరిగిందన్నారు. అంబులెన్స్‌పై ప్రధాని ఫోటో పెడితే దాన్ని తీయించివేసినా కూడా అభ్యంతరం చెప్పలేదని, కేవలం ఇక్కడి ప్రాంత అభివృద్ధికే ఎల్లప్పుడూ కృషి చేశానన్నారు. బీజేపి పార్టీకి సంబంధం లేకున్నా కొంతమంది పనిగట్టుకొని సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉన్న పెద్ది నవీన్ అనే కార్యకర్తపై దాడి చేశారన్నారు. ఎప్పుడు ఎన్నికల్లో పోటీ చేసినా దుబ్బాక మున్సిపాలిటీ నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చారని, మరోసారి కూడా కమలం పువ్వు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం దుబ్బాకకు చెందిన పలువురు యువకులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం

### గుండం రాజమహేందర్‌రెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 01, మనం న్యూస్ః నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని గుండం రాజమహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కాబట్టి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ఎంపిపి గజ్జెల సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, మాజీ ఏఎంసి ఛైర్మన్‌నంట బాపురెడ్డి, భూపతి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు గొట్టం బైరయ్య, చార్వాక కుమార్, నితిన్ అరుణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన గుడికందుల యువత



తొగుట, నవంబర్ 01, మనం న్యూస్ః తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువత బుధవారం తొగుటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుడికందుల గ్రామానికి చెందిన డావుల గల్ల కనకయ్య, దిలీప్, ఇ. కనకయ్య, ఏ. నర్సయ్య, బి. శ్రీనివాస్, డి. రాకేష్, వి. మహేష్, బి. కనకయ్య, బి. ఎల్లయ్య, బి. చంద్రయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయ్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపును అడ్డుకోలేరని, ప్రజలను మభ్యపెట్టి ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి నేడు ప్రజలను ఓట్లు అడగడానికి వచ్చిన బిఆర్ఎస్, బీజేపి నాయకులను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పార్టీ అధికారంలోకి రాగానే ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కొంగరి నర్సింలు, మండల యూత్ అధ్యక్షులు ముడికె స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, తుక్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బర్రెంకల సావమి, గోపాల్, దూలం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులుగా జహంగీర్ నియామకం



మిరుదొడ్డి, నవంబర్ 01, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన జహంగీర్‌ను మిరుదొడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన జహంగీర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను కాంగ్రెస్ మండల పార్టీ యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని, ఈ ఎన్నికల్లో శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయడానికి మండలంలోని యూత్ సభ్యులను కలుపుకొని పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేశం, ఉపాధ్యక్షులు అర్షద్, మల్లుపల్లి గ్రామాధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, నాయకులు రాజు, కన్నారెడ్డి, ఎల్లం, గణేష్, మహేందర్‌రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం బాగోతం పై కాంగ్రెస్ వినూత్న నిరసన

## కేసీఆర్ ఫోటోతో నోట్ల ముద్రణ

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్

హుస్నాబాద్,నవంబర్ 1,(మనం న్యూస్): కాళేశ్వరం బాగోతం పై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట బుధవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బాగోతాన్ని ప్రజలకు వివరించేందుకు కేసీఆర్ ఫోటోతో తయారు చేసిన నోట్లను ఏటిఎమ్‌లో పెట్టి ఆ నోట్ పై కాళేశ్వరం కరప్షన్ రావు బ్యాంకు, కేసీఆర్ ప్రభుత్వం హామీ, శతాబ్దపు అతి పెద్ద స్కాం, తెలంగాణ ప్రజల నెత్తిన టోపీ అంటూ ముద్రించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల స్కాంకు






సంబంధించిన వివరాలను ప్రజలకు అర్థమయ్యేలా వినూతన్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కేసీఆర్ ఈ దశాబ్దపు అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను నాసిరకంగా చేయడంతోనే ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి బోయిన నరేశ్, హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాదరబోయిన శ్రీకాంత్, కార్యదర్శులు పోగుల కుమార్, ముడిక ప్రశాంత్, ఆయా మండలాల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, చెన్నవెని సాగర్, పంద్రాల దాము, నారగొని నరేందర్, మరుపాక గణేశ్, కొండపర్తి నగేష్, పున్న రంజిత్, శేఖర్, కిషన్, జగన్, మోహన్, తదితరులున్నారు.




# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## -ఓటు వినియోగంపై వినూత్న కార్యక్రమం

## -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 01, మనం న్యూస్: జిల్లాలోని ఓటర్లంతా ఖచ్చితంగా వారి ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శరత్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవగాహనపై బుధవారం జిల్లా కేంద్రంలో కంది ఐఐటి నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ఎడ్లబండ్ల ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవగాహనపై బుధవారం జిల్లా కేంద్రంలో వినూత్నంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో ప్రధాన్యత కలదని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాన్ని స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. నవంబర్ 30వ తేదీన వందకు వందశాతం ఓటరు నమోదు శాతం జరిగేలా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాకతీయ పాఠశాలలో ఘనంగా పింక్ కలర్ డే వేడుకలు

## హాజరైన ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి




సిద్దిపేట అర్బన్, నవంబర్ 01, మనం న్యూస్: సిద్దిపేట పట్టణంలోని కాకతీయ టెక్నో పాఠశాలలో బుధవారం పింక్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రకృతిలోని రంగుల గొప్పతనాన్ని, వాటి ప్రాముఖ్యతను చిన్ననాటి నుండి విద్యార్థులకు తెలిపినట్లయితే వారు ప్రకృతిని రక్షించే విధంగా బాధ్యతగా మెలుగుతారన్నారు. రంగులలో పింక్ కలర్ శుభ సూచకంగా వాడుతారని, అందుకు ఉదాహరణగా రాష్ట్ర సాధన ఉద్యమంలో సీఎం కేసీఆర్ పింక్ కలర్ ఎంచుకొని శుభసూచకంగా దేశవ్యాప్తంగా పరిచయం చేసి విజయవంతమయ్యారన్నారు. ప్రకృతిలోని ప్రతి ఒక్క రంగు గురించి విద్యార్థులకు తెలియజేయడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా పింక్ కలర్ డ్రెస్‌లు ధరించి, వివిధ రకాల టోపీలు , బెలుఊన్లు, పండ్లను బొమ్మలను ధరించి నృత్యాలు చేస్తూ అందరిచే శభాష్... అనిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకే ప్రతిపక్షాల దాడులు

## ప్రతి కార్యకర్త కృషి చేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 01, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని ఓడించలేకే దాడులకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్, అందె గ్రామాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి అధ్యక్షతన నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యారాజకీయాలు చేసే నాయకులకు





గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే నేపథ్యంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీలు కుట్రలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెరాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం కార్యకర్తలపై ఎంతైనా ఉందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పోలీస్‌రాజులు, సర్పంచ్ శంకర్, రాములు, ఎంపిటిసి లలిత సత్యం, తెరాస నాయకులు బాపురెడ్డి , భూపతి గౌడ్, లింగం, కుమార్, బాల్‌నర్సింలు, తుమ్మల బాల్‌రాజు, మహేందర్‌రెడ్డి, నితిన్, అశోక్‌తోపాటు ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలు



నంగునూరు, నవంబర్ 01, మనం న్యూస్: రైతుల సౌకర్యార్థమే కొనుగోలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏపియం ఆంజనేయులు, ఏఓ గీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంక్షాపూర్, ముండ్రాయి, పాలమాకుల, గట్ల మల్యాల, ఖాత గ్రామాల్లో ఐకేపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2183లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాస్, లింగం, శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, మల్లేశం, ఆయా గ్రామాల విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సతీమణి అరుణ

## భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు

కొమురవెల్లి, నవంబర్ 01, మనం న్యూస్: జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని మల్లికార్జున స్వామి వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సతీమణి అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపలి శ్రీనివాస్, ఎంపిటిసి భర్త లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం, మేడికుంట శ్రీనివాస్, ఏర్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేత



దుబ్బాక, నవంబర్ 01, మనం న్యూస్ః దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన జెడ్పి ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ 50వ జన్మదినం సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు బుధవారం బ్లాంకెట్లు అందించారు. దుబ్బాక పట్టణంలోని ఎంఆర్‌సిలో భవిత సెంటర్‌లోని విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ తన జన్మదినం సందర్భంగా బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా బ్లాంకెట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చంద్రశేఖర్ తన మృదుస్వభావంతో నేడు జన్మదినం సందర్భంగా బ్లాంకెట్లు పంపిణీ చేయగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పి రమాదేవి, ఫిజియోథెరపిస్ట్ ప్రకాష్‌రావు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ గణేష్, పిఈటి నరేష్, సిఆర్‌పిలు నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావుకే మా ఓటు

### అక్కెనపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం

నంగునూరు, నవంబర్ 01, మనం న్యూస్ః ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మా ఓట్లన్నీ గంపగుత్తగా మంత్రి హరీష్‌రావుకే వేస్తామని, మా పార్టీ మద్దతు హరీష్‌రావుకే అంటూ మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాన్ని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమ, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగకృష్ణారెడ్డిలకు బుధవారం అందించారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా నీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత పాలకుల హయాంలో మండలానికో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉంటే నేడు కేసీఆర్ పాలనలో ఊరికో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి, మంత్రి హరీష్‌రావుకు మద్దతుగా ఓట్లు పడ్డాయని, ప్రతి ఎన్నికల్లోనూ మద్దతు తెలుపుతూ ఓట్ళ్ని మంత్రి హరీష్‌రావుకే వేసి లక్ష యాభై వేల పై చిలుకు మెజార్టీ వచ్చేలా కృషి చేసి నంగునూరు మండల సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు గోవిందారం రవి, బిఆర్ఎస్ మండల ఏఎంసి మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు గోవిందారం రవి, మండల అధికార ప్రతినిధి తుమ్మకోలు మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అప్పిన వెంకటయ్య, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక ధృఢత్వానికి యోగా అద్భుత సాధనం

### యోగాతో ప్రపంచాన్ని శాసించవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 01, మనం న్యూస్ః మానసిక శారీరక ఆధ్యాత్మిక శక్తులను వెలికితీయడానికి యోగ అద్భుత సాధనమని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట టిటిసి భవన్లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల ముగింపు ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలోని జంతు తత్వాలను అధిగమించి మనిషిగా వికసించడానికి యోగ తోడ్పడుతుందన్నారు. ప్రతి పనిని వందశాతం ఏకాగ్రతతో చేయ







గలుగతామన్నారు. యోగాతో అనారోగ్యాలకు దూరగా ఉండడానికి, జీవితంలో చదువులో గెలవడానికి యోగా సాధన చక్కటి మార్గమని, ఓడిపిఓయిన వారు మరింత బలంగా సాధన చేసి గెలుపును సాధించుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. రాష్ట్రంలోని పాత పది జిల్లాల నుండి యోగా క్రీడాకారులు ఈ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవ్, ఎస్‌జిఎఫ్ ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, , ఎస్‌జిఎఫ్ పరిశీలకులు కమలాకర్, ఇమ్రాన్, టెక్నికల్ ఆఫీసర్ రవిందర్, డివైఎఫ్ఓ అధికారి నాగేందర్, రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు తోట సతీష్, శిక్షకురాలు సంధ్య, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి

### బిఆర్ఎస్, బీజేపి నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



బెజ్జంకి, నవంబర్ 01, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి వంటివి అందుతాయని మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం రోజున బెజ్జంకి, వీరాపూర్, గూడెం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బీజేపి పార్టీల నుండి భారీ ఎత్తున ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలోని బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ప్రజలను మోసం చేయడానికి తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో ఏమాత్రం లేవన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపాయన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నర్సయ్య, అక్కరవేణి పోచయ్య, బోనగం రాజేశం, ఇస్కిల్లా లయ్య, రొడ్డ మల్లేశం, శానగొండ శ్రవణ్, మిట్టపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బోనాల ఐలయ్య, మహంకాళి బాబు, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ అనాజీపూర్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

దుబ్బాక/రాయపోల్, నవంబర్ 01, మనం న్యూస్ః రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపి కార్యకర్తలు సుమారు 30 మంది బిఆర్ఎస్, బీజేపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని బిఆర్ఎస్, బీజేపి పార్టీ వల్లే ప్రజలకు ఎలాంటి లబ్ది చేయూరలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని, అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐలాపురం కనకయ్య, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్‌రెడ్డి, అనాజీపూర్ గ్రామ అధ్యక్షులు కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేశం, తిమ్మక్‌పల్లి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ దయాకర్, కర్ణాకర్, వెంకటేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## రఘునందన్‌రావు గెలుస్తాడనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### నిందితుడికి, బీజేపికి ఎలాంటి సంబంధం లేకపోయినా సోషల్ మీడియాలో ప్రచారం సరికాదు



మిరుదొడ్డి, నవంబర్ 01, మనం న్యూస్ః నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు గెలుస్తాడనే ఉద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బీజేపి జిల్లా నాయకులు ధర్మారం రవి అన్నారు. బుధవారం బీజేపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్దాల పునాదులపై రాజకీయాలు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడాన్ని తాము త్రీవంగా ఖండిస్తున్నామని, ఆయన త్వరగా కోలుకోవాని ఆకాంక్షించారు దాడికి పాల్పడిన నిందితుడికి , తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేనప్పటికీ సోషల్ మీడియాలో బీజేపి కార్యకర్తలంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా వారు సత్యాన్ని గ్రహించి నిందితుడిపై కఠిన చర్యలు తీసకోవాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపి నాయకులు కిషన్, నరేష్, బాల్‌రెడ్డి, వెంకటేష్, నవీన్, శ్రీనివాస్, యాదగిరి, చంద్రారెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు



సిద్దిపేట, నవంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ముందస్తు పోలీసు అధికారుల అనుమతి తీసుకొని నిర్వహించుకోవాలని సూచించారు. శాంతిభద్రత పరిరక్షణ నిమిత్తం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సూచించారు.

**-144 సెక్షన్ అమలు**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ వేసే సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ కార్యాలయాల వద్ద 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు సిపి శ్వేత తెలిపారు.

## ప్రజా నాయకుడు చింత ప్రభాకర్

### కౌన్సిలర్ రేణుక శివకుమార్



సదాశివపేట, నవంబర్ 01, మనం న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చింతా ప్రభాకర్‌కు మద్ధతుగా సదాశివపేట పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ రేణుక శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌హెచ్‌డిస్ ఛైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ప్రజల మనిషి అని, తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజాసేవ చేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. చింత ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా ఒకే విధంగా మున్సిపాలిటీకి కోట్ల నిధులు తీసుకువచ్చి సదాశివపేటను అభివృద్ధి చేశారన్నారు. కావున ఈసారి ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది కాంగ్రెస్సే

**-ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం**

**-బిఆర్ఎస్, బీజేపి రెండు పార్టీలు చీకటి దొంగలు**

**-కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**



దౌల్తాబాద్, నవంబర్ 01, మనం న్యూస్ః బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్‌పల్లి, కోనాపూర్, ఇందుప్రియాల్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ముత్యంరెడ్డి ఏ ఆశయ సాధన కోసమైతే ప్రజల కోసం పరితపించారో అవే ఆశయాలను ఆయన తనయుడిగా తాను ముందుకు తీసుకువెళ్తానని, ఇందుకు దుబ్బాక ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు రెండూ చీకటి దొంగలని, అందుకే ఒకరికపై ఒకరు విమర్శలు చేసుకుంటూ మధ్యలో కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ వాటిని ప్రజలెవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. తొమ్మిదేండ్లు ఎంపిగా ఉండి ఏమీ చేయలేని వ్యక్తి కొత్త ప్రభాకర్‌రెడ్డి అయితే రెండున్నరేండ్లు దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉండి రఘునందన్‌రావు కూడా ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. ఇలాంటి నాయకులతో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందదని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి తాను గతంలోనే ప్రతి మండలానికి ప్రత్యేక మేనిఫెస్టో ప్రకటించడం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేస్తే ఆరు గ్యారంటీలను సైతం ప్రకటించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి దుబ్బాక ప్రజా సేవలతో తరిస్తానన్నారు. కావున ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో తమ ఓటును హస్తం గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచ్‌లు భద్రయ్య, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, మల్లారెడ్డి, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

**ఫ్లాగ్‌మార్చ్‌లో దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ**



దుబ్బాక, నవంబర్ 01, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ అన్నారు. సిపి శ్వేత ఆదేశాల మేరకు బుధవారం రోజున దుబ్బాక మండల పరిధిలోని పోతారం, చీకోడు, గంభీర్‌పూర్ గ్రామంలో సిఐ కృష్ణ, ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు గురిచేయాలని ప్రయత్నించినట్లయితే ఎన్నికల అధికారులకు లేదా పోలీసుల దృష్టికి తీసుకువస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్వతంత్ర భారతావనిలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి పౌరుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా తమకు నచ్చిన నాయకుడికి ఓటు వేసి ఎన్నుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు, అధికారులకు సహకరించాలన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.



# క్రమశిక్షణకు మారుపేరు సురభి దయాకర్‌రావు

**సురభి దయాకర్‌రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వెంకటరమణ**

గజ్వేల్, నవంబర్ 01, మనం న్యూస్ః ఉన్నత ఆశయాలతో విద్యాసంస్థలు స్థాపించి విద్యార్థులకు మంచి నడవడికతో వారి భవిష్యత్తును తీర్చిదిద్ది క్రమశిక్షణకు మారుపేగా సురభి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సురభి దయాకర్‌రావు నిలిచారని సురభి దయాకర్‌రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వెంకటరమణ కొనియాడారు. బుధవారం సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ సురభి దయాకర్‌రావు జయంతి సందర్భంగా కళాశాల సెక్రటరీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆదేశాల మేరకు కళాశాలలో దయాకర్‌రావు జన్మదిన వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈస ందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని, సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో ఏ పని చేసినా అది విజయవంతం అవుతుందని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా తోడ్పడుతుందని ఎల్లప్పుడూ మంచినే సూచించేవారన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళావాల సిబ్బంది డా. శేష ఫణీంద్ర, డా. రంగు నిర్మల, చెరుకు నరేష్‌రెడ్డి, సౌమ్య, సౌందర్య, ఈశ్వర్, బి. అరుణ, స్వామి, పూజిత, కృష్ణ, కె. అరుణ, ప్రవీణ్, కరుణాకర్, పి.వి. బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





# నవంబర్ 3, 4న ఇర్ఫాని దర్గా 21వ ఉర్సు ఉత్సవాలు

## అఖిల భారత కవి సమ్మేళనం

సంగారెడ్డి, నవంబర్ 01, మనం న్యూస్ః సంగారెడ్డి శివారులోని శిశు మందిర్ ముందు గల ఇర్ఫాని దర్గా 21వ ఉర్సు ఉత్సవాలు నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నాయి. మౌలాన్ అలాజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలీ షా బందానవాజీ తన 108 సంవత్సరాల జీవిత హయాంలో ఎందరికో సన్మార్గం, నీతి, నిజాయితీ, మోక్షం, భక్తి, ఆరాధన బోధించారు. ఎందరో జీవితాలకు దిశానిర్ధేశం చేశారు. గమ్యం మానవుని జన్మ కర్తవ్యమని, సమాజ నైతిక విలువలు, ఇతరుల పట్ల సత్ప్రవర్తన లేని వారికి నీడ కల్పించడం వంటి మార్గాల ద్వారా భక్తులు తమ కష్టాలు కోర్కెలు మొక్కులు తీర్చుకునేవారు. ప్రతి ఏడాది జరిగే ఉర్సు ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా మొక్కులు చెల్లించుకుంటారు. మహారాష్ట్ర, కర్ణాటక, నాందేడ్, బీదర్, బస్మత్, పర్భని, నిజాబాద్, ఆదిలాబాద్, మెదక్, సిద్దిపేటతోపాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వసాతరు. నవంబర్ 3న స్థానిక జామీయ మజీద్ జిల్లా జైలు దగ్గర నుండి సాయంత్రం 5 గంటల నుండి ప్రధాన రహదారుల గుండా గంధం ఊరేగింపు, రాత్రి 8 గంటలకు ఇర్ఫానీ దర్గాలోగంధారాధన జరుగుతుంది. 9 గంటలకు దర్గా ప్రాంగణంతో అఖిల



భారత కవి సమ్మేళనం, దీనికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ కవులు షకీల్ అజ్మీ (ముంబాయి), అబ్రార్ షిఫ్ (అమరావతి), ఆరిఫ సైఫీ (హైదరాబాద్), షా-ఉర్ ఆశ్నా (బుర్హాన్పూర్), షఖీల్ (జహీరాబాద్‌తోపాటు




తదితరులు పాల్గొంటారు. 4వ తేదీన సాయంత్రం దీపారాధన, మహిపిలే సమా (ఖవ్వాలి), అన్నదానం జరుగుతుంది. రెండు రోజుల కార్యక్రమంలో వివిధ దర్గాల పీఠాధిపతులు, ప్రజలు , భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు సజ్జాద నషీన్ హకీస్ ఉమర్‌బిన్ అహ్మద్ తెలిపారు.

## సైబర్ నేరాలకు గురి కావద్దు




సిద్దిపేట రూరల్, నవంబర్ 01, మనం న్యూస్ః సైబర్ నేరస్తుల వలలో పడి మోసపోవద్దని అడిషనల్ డిసిపి మల్లారెడ్డి సూచించారు. తెలంగాణ సైబర్ సెల్ ఆదేశానుసారం సైబర్ జాగృతా దివస్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఎలాంటి మోసాలకు పాల్పడుతారో విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, హెచ్ఎం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబర్ 01, మనం న్యూస్ః రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాజీ శాసన మండలి ఛైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పక్షాలకు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అడిగే హక్కు అందరికీ ఉందన్నారు. దుబ్బాకలో ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి దురదృష్టకరమన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కోడికత్తి డ్రామా అంటున్నారని ఆయన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడులు చేయడం, హింసకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎవరైనా పోటీ చేయవచ్చని, ఓట్లు అడగవచ్చన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ఎక్కడా కూడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని గుర్తు చేశారు. సీఎం కేసీఆర పార్టీని క్రమశిక్షణతో నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల పాలన, బిఆర్ఎస్ పాలనలో చాలా వ్యత్యాసం ఉందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి నవరత్నాల పేరిట మేనఫెస్టో విడుదల చేశామన్నారు. ఈసమావేశంలో కార్పోరేటర్లు పుష్ప నగేష్,



సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మాజీ కార్పోరేటర్ అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపిల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన చింతా ప్రభాకర్



సదాశివపేట, నవంబర్ 01, మనం న్యూస్ః సదాశివపేట మండల పరిధిలోని ముబారక్‌పూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్‌లోకి చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో, సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వెంకట్‌శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్ని రోజులు జగ్గారెడ్డి పక్షాన ఉన్నా గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని, అందుబాటులో ఉండి మా గ్రామంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వంటివి చేసిన చింతా ప్రభాకర్‌కే తాము అండగా నిలుస్తామన్నారు. చింత ప్రభాకర్ వెంట ఉండి ఆయన విజయంలో భాగస్వామ్యం అవుతామన్నారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కేసీఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి శ్రీశైలం, వార్డు సభ్యులు వీరారెడ్డి, నాయకులు నర్సింలు, వెల్దూరు సర్పంచ్ లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారంలో దూకుడు పెంచిన బిఆర్ఎస్

### ఎమ్మెల్యే తనయుడు, సతీమణి చెరోవైపు ప్రచారం

జిన్నారం, నవంబర్ 01, మనం న్యూస్ః ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డికి మద్ధతుగా జిన్నారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ తన దూకుడు పెంచింది. మహిపాల్‌రెడ్డి తనయుడు గూడెం విక్రంరెడ్డి, మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ, గూడెం మధుసూదన్‌రెడ్డి సతీమణి కల్పన సంతోష్‌రెడ్డి లు చెరోవైపు ప్రచారం చేస్తూ మహిపాల్‌రెడ్డికి మద్దతు కూడగడుతున్నారు. జిన్నారం మండలంలోని ఊట్ల, పెద్దమ్మగూడెం, జిన్నారం,మంగంపేట్, అండూర్ గ్రామంలో తెరాస పార్టీ ఇంటింటి ప్రచారం మహిపాల్‌రెడ్డి తనయుడు విక్రంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పటాన్‌చెరులో ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ మూడవసారి కూడా మైపాల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, వైస్ ఎంపిపి గంగు రమేష్, రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, ఊట్లగ్రామ సర్పంచ్ కొరివి ఆంజనేయులు, మంగంపేట సర్పంచ్ నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, ఊట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పెర మహేష్, యువ నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన నిందితుడి అరెస్ట్

### వివరాలు వెల్లడించిన పోలీసులు



సిద్దిపేట, నవంబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః ఏదైనా సంచలనమైన సంఘటన చేసి తాను అందరి దృష్టిలో పడాలని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు నిందితుడు గటం రాజు ఒప్పుకున్నాడని సిపి శ్వేత తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 30న దౌల్తా బాద్ మండలం సూరం పల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నిక ల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై గటం రాజు కత్తితో కుడి వైపు కడుపులో పొడిచి హత్యాయత్నం చేయగా గన్‌మెన్ గటం రాజును పక్కకు నెట్టి ప్రభాకర్‌రెడ్డిని గజ్వేల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేసిన అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయ్యంగారి నర్సింలు తండ్రి సత్తయ్య ఇచ్చిన దరఖాస్తుపై దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి గటం రాజును విచారించగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని చంపాలన్న ఉద్దేశంతో వారం రోజుల క్రితం దుబ్బాక మార్కెట్‌లో కత్తి కొన్నట్లు, కొన్ని రోజుల నుండి ప్రచారం ఏ గ్రామాలలో చేస్తున్నాడని సమాచారాన్ని తెలుసుకొని 30వ తేదీన సూరంపల్లి గ్రామంలో హత్యాయత్నం చేశాడు. దౌల్తాబాద్ ఎస్ఐ చైతన్యరెడ్డి, సిబ్బంది కలిసి రాజును అదుపులోకి తీసుకొని రక్తగాయాలైన అతన్ని ప్రథమ చికిత్స చేయించి గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బుధవారం డిశ్చార్జ్ అయిన తర్వాత తొగుట సిఐ కమలాకర్ అదుపులోకి తీసుకొని విచారించారు. గటం రాజును అరెస్ట్ చేస జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు. గన్‌మెన్ ప్రభాకర్ నుండి కత్తి, పాస్టర్ అంజయ్య నుండి ఫోన్ స్వాధీనం చేసుకొని కోర్టులో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. గటం రాజు పలు ఆన్‌లైన్ వెబ్ ఛానెల్‌లో విలేకరి అని చెప్పుకుంటూ ప్రజలను బెదిరిస్తూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ జల్సాలకు వాడుకునే వాడని, ఈ విషయంపై రాజుపై ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పద్మా దేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పాపన్నపేట, నవంబర్ 01, మనం న్యూస్‌: పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి ఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్‌రావు హాజరై కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్‌కు బిఆర్‌ఎస పార్టీకి ముఖ్యమైన ఎన్నికలని, భవిష్యత్ నిర్ణయించే ఎన్నిక అన్నారు. అందరినీ కలుపుకొని పోవాలని, మంచి కార్యకర్తలు ఇక్కడ ఉన్నారని అంటూనే 22 ఏళ్ల అనుబంధం మనదని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం పాపన్నపేట ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉదో అందరూ ఆలోచించాలన్నారు. మ్మెల్యే పద్మారెడ్డి ప్జల్లో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా హ్యాట్రిక్ కొట్టేది కేసీఆర్ అని, మన ఎమ్మెల్యేగా కూడా మన పార్టీ వాళ్లు ఉంటే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతి రైతుకు రూ.15 వేలు అని కుట్ర చేస్తున్నది కాంగ్రెస్, రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామని, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకురూ. 3 వేలు ఇవ్వబోతున్నామన్నారు. ఏటా 1300 కోట్లు ఎక్కువ ఖర్చు అవుతున్నా సీఎం కేసీఆర్ ఇస్తారన్నారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ గెలిచాక ఆసరా పింఛన్ రూ. 5 వేలు చేయబోతున్నారన్నారు. విష ప్రచారాలు తిప్పికొట్టాలని, మెదక్‌లో గులాబీ జెండా ఎగరాలన్నారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్యే పద్మారెడ్డిని గెలిపించాలన్నారు. అనంతరం కాంగ్రెస్‌కు చెందిన ఎల్లాపూర్ మాజీ సర్పంచ బేగరి యాదయ్యతోపాటు తదితరులు మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షలుఉ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -ఎర్రోళ్ల శ్రీనివాస్

కొండాపూర్, నవంబర్ 01, మనం న్యూస్‌: ఈసారి జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ చింతల్‌లోఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కొండాపూర్ మండల మహిళా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న కారు గుర్తుకు ఓటేసి చింత ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపి, కాంగ్రెస్ దొంగ మాయమాటలు మహిళలు ఎవరు నమ్మవద్దన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఐదేళ్లలో గ్రామానికి చేసింది శూన్యమన్నారు. అలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. అనంతరం బిఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నిండు మనసుతో మహిళలంతా ఆశీర్వదించి త్వరలో జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగ్గారెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ పట్నం మాణిక్యం, సంగారెడ్డి మహిళా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### గజ్వేల్ రూరల్ సిఐ జానకిరాంరెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 01, మనం న్యూస్‌: భారత రాజ్యాంగం పౌరులకు అందించిన ఓటు హక్కును ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని గజ్వేల్ రూరల్ సిఐ జానకిరాంరెడ్డి అన్నారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సిపి శ్వేత ఆదేశాల మేరకు గజ్వేల్ రూరల్ సిఐ జానకిరాంరెడ్డి, ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర బలగా లకు భౌగోళిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తప్పకుండా పాటించాలన్నారు.

# గజ్వేల్ ప్రజలకు ఈటల కొండంత అండ

### -నష్టపోయిన వారిని కాపాడే బాధ్యత బీజేపిది

### -బీజేపికి ఒక్క అవకాశమిద్దాం: కప్పర ప్రసాద్‌రావు



గజ్వేల్, నవంబర్ 01, మనం న్యూస్‌: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గజ్వేల్ నుండి బీజేపి తరుపున బరిలో నిలుస్తున్న ఈటల రాజేందర్ గజ్వేల్ ప్రజలకు అండగా నిలుస్తారని నాయకులు కప్పర ప్రసాద్‌రావు పేర్కొన్నారు. కొండపోచమ్మ దేవాలయం నుండి ప్రచారం మొదలు పెట్టినట్లు బీజేపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకులు గిరివర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 3వ తేదీన గజ్వేల్‌కు ఈటల రాజేందర్ రానున్నారన్నారు. ఈటల వస్తున్నాడంటేనే సర్పంచ్‌లు, జెడ్పిటిసిలకు సంతోషంగా ఉందని, వారికి మంజూరు కావాల్సిన బిల్లులన్నీ మంజూరయ్యాయన్నారు. ఈటల వంటి ప్రశ్నించే నాయకుడు ఉంటేనే ప్రభుత్వం ప్రజలకు అన్నీ సమకూరుస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి ఐదేళ్ల పాటు ఈటలకు అవకాశమిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తారన్నారు. ఈటల వస్తే గజ్వేల్ ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. పదేళ్లుగా మర్చిపోయిన నేతలను ఎమ్మెల్యేల నుండి సీఎం వరకు ఫోన్‌లు చేస్తున్నారని కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఓటమి భయంతోనే జిల్లాలో మీటింగ్‌లు పెట్టి నాయకులు, కార్యకర్తలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి ఈటల రాజేందర్‌ను ఆశీర్వదించిభారీ మెజార్టీతో గెలిపించాలనిఇ వారు కోరారు. అదేవిధంగా ఈనెల 3వ తేదీన కొండపోచమ్మ ఆలయం నుండి ఈటల రాజేందర్ ప్రచారం ప్రారంభించారని, జగదేవ్‌పూర్, మార్కుక్, ములుగు, వర్గల్ మండలాల బీజేపి కార్యాలయాలు ప్రారంభించిన అనంతరం గజ్వేల్‌లో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే సి-విజిల్‌యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 01, మనం న్యూస్‌: ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లయితే సి - విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో పేరొకన్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లే అన్నారు.సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, ఫోటోలు, వీడియోలు తీసేటప్పుడు, అప్‌లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్మఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్‌గా లోకేషన్ నమోదవుతుందన్నారు. ముఖ్యంగా యాప్‌ను యువత ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలకు చెక్ పెట్టాలన్నారు. సి విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి పిఎసిఎస్ ఛైర్మన్ పరామర్శ

మిరుదొడ్డి, నవంబర్ 01, మనం న్యూస్‌: ఇటీవల మిరుదొడ్డి మండల కేంద్రంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన కాస కళ్యాణ్ అనే యువకుడి కుటుంబాన్ని పిఎసిస్ ఛైర్మన్ లిగాల రాజలింగారెడ్డి బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెం దడం చాలా బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఏఎంసి ఛైర్మన్ వల్లాల సత్యనారాయణ, బిఆర్‌ఎస్ నాయుకులు సూకూరి లింగం, కాస కిష్టయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలే బిఆర్‌ఎస్‌కు శ్రీరామ రక్ష

### గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, నవంబర్ 01, మనం న్యూస్‌: బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మళ్లీ మూడవసారి అదికారంలోకి రావడానికి కృషి చేయాలని ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షలుఉ బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేఈసార్ ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చాయన్నారు. ఎన్నడూ లేని విధంగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఆసరా పింఛన్ల వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యమైందని, నేడు ఎన్నో పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కాపీ కొడుతుందని, బీజేపి, కాంగ్రెస్‌ల స్వార్థ రాజకీయాలకు ప్రజలు బలికావద్దన్నారు. ప్రజలు మరోసారి ఆలోచించి మచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను గెలిపంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఇప అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ప్యాక్స్ ఛైర్మన్ వెంకటేష్ గౌడ్ బిఆర్‌ఎస్ మండల సమన్వయ సమితి సభ్యులు పండరి రవిందర్‌రావు, ఎంపిటిసి అశోక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ లక్ష 50 వేల మెజార్టీతో గెలవాలి

### కొండపోచమ్మకు ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు



జగదేవ్‌పూర్, నవంబర్ 01, మనం న్యూస్‌: వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం నుండి సీఎం కేసీఆర్ మూడవసారి లక్ష 50 వేల మెజార్టీతో గెలిచి రికార్డు సృషించాలని కోరుతూ మండల పరిధిలోని కొండపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలు చోటు లేదన్నారు. ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అంతే కాకుండా వచ్చే ఎన్నికలకు అద్భుతమైన మేనిఫెస్టో ప్రకటించారన్నారు. సారుకు ఎదురు లేదు కారుకు తిరుగులేదన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను అబద్ధపు మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఒకేసారి వందకు పైగా అభ్యర్థులను ప్రకటించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి, ఎంపిపి బాలేశం, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నరేష్‌గుప్తతోపాటు తదితరులు పాల్గొన్నారు.